సాక్షి
పార్వతీపురం మన్యం


సోమవారం । 6 । మే । 2024



మరో 7 రోజులు

సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార హోరు సాగుతోంది. కదనరంగంలో తలపడే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాన ప్రత్యర్థులెవరో స్పష్టమైంది.

- 8లో



కొత్త హంగులు

టీడీపీ ప్రభుత్వం హయంలో ఆగిపోయిన గిరిజనమ్యూజియం పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పునఃప్రారంభించింది.

- 8లో



తొలి ఓటు పడిందోచ్..!

సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది.

- 8లో

న్యూస్‌రీల్

బాలేరు రోడ్డుకు ఏనుగుల గుంపు



బాలేరు వద్ద ఏబీ రోడ్డు సమీపంలోని పంట పొలాల్లో ఏనుగుల గుంపు

భామిని: ఆహారం కొరతతో ఏనుగుల గుంపు పట్టపగలు అరు బయటకు వచ్చి ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం భామిని మండలంలోని బాలేరు వద్ద ఏబీ రోడ్డు సమీపంలోకి నాలుగు ఏనుగుల గుంపు వచ్చి పంటలను తినివేశాయి. మామిడి చెట్ల కొమ్మలు, చెరుకు పంటతో పాటు వ్యవసాయ బోరు పైపులను బయటకు లాగి పాడు చేశాయి. ప్రజలు, రోడ్డుపై ప్రయాణికులు బారులు తీరి చూస్తుండగానే ఏనుగులు విధ్వంసానికి పాల్పడ్డాయి. ఏనుగుల గుంపు రోడ్డు సమీపంలోకి రావడంతో గ్రామస్తులు పరుగుపెట్టారు. రాత్రిపూట రోడ్డుపై ప్రయాణాలు కష్టంగా మారుతున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ సిబ్బంది సమీపంలో లేకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు.

వైఎస్సార్‌సీపీలో 50 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో పీడిక రాజన్నదొర

సాలూరు: పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి. వారికి వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర, పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. చేరికల కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ చింతగడదాస్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నీట్



విజయనగరం అర్బన్: మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన నేషనల్ ఎంట్రెన్స్ అండ్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నీట్) జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 571 పట్టణాల్లోనూ, 14 బోర్డు సిటీలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నీట్‌ను నిర్వహించింది. జిల్లా కేంద్రంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 1,727 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 40 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో బాలికలు 1,282 మంది, బాలురు 405 మంది ఉన్నట్టు పరీక్షల నిర్వహణ జిల్లా కో-ఆర్డినేటర్ రవి కె.మండా తెలిపారు.

నేటి నుంచి హోం ఓటింగ్

పార్వతీపురంటౌన్: జిల్లాలో సోమవారం నుంచి 9వ తేదీ వరకు హోమ్ ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు హోం ఓటింగ్ విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టారన్నారు. జిల్లాలో 85 ఏళ్లు దాటిన వారు 3,900 మంది ఉండగా 270 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. 12,247 మంది దివ్యాంగులు ఉండగా 383 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. హోం ఓటింగ్ ఎన్నికల సిబ్బందిని ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వారి ఇళ్లకు వెళ్లి హోం ఓటింగ్ నమోదు చేస్తారన్నారు. హోం ఓటింగ్ విధానంలో సెక్టోరల్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ బూత్ అధికారి, ఆర్మ్‌డ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్ ఉంటారన్నారు.

తొలిరోజు 42 శాతం ఓటింగ్



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఆర్‌ఓ విష్ణుచరణ్

సాలూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని ఐటీడీఏ పీఓ, సాలూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విష్ణుచరణ్ పరిశీలించారు. నియోజకవర్గంలో 1,291 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం పేర్లు నమోదు చేసుకోగా.. తొలిరోజు 546 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. 42 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది.

రూటే సెపరేటు

ఆయన స్థానికుడు కాదు. ఓ ఎన్ఆర్ఐ(నాన్ రెసిడెంట్ ఇండియన్). కానీ ఇక్కడే నివాసమంటూ జనాలకు నమ్మబలుకుతున్నాడు. విదేశాల్లో ఉద్యోగమని..ప్రజాసేవ కోసం ఇక్కడికి వచ్చానని ఊదర గొడుతున్నాడు. నియోజకవర్గ రాజకీయాల్లోకి వస్తూనే టీడీపీలో ముసలం సృష్టించాడు. అప్పటివరకు నియోజకవర్గ రాజకీయాల్లో తమదైన ముద్ర వేసిన ఓ మాజీ ఎమ్మెల్సీని, మరో మాజీ ఎమ్మెల్యేను పూర్తిగా పక్కకు నెట్టేశాడు. పార్టీని తన చేతుల్లోకి తీసుకుని నిట్టనిలువునా రెండు వర్గాలుగా చీల్చేశాడు. ఒంటెత్తు పోకడలకు తెరతీసి ఎవరైనా తన వద్దకే రావాలి గానీ..తాను ఎవరి వద్దకూ వెళ్లనంటూ పార్టీలో విభేదాలకు ఆజ్యం పోశాడు. ఈ పంచాయితీ అధిష్టానం దగ్గరికి వెళ్లినా..'చినబాబు' మద్దతుతో ఆయన మాటకు ఎదురే లేకపోయింది. దీంతో పార్టీ సీనియర్ నాయకులంతా ఇప్పుడు అంటీముట్టనట్లు ఉంటున్నారు.



- అందరి వాడు కాదు
- నిన్నమొన్నటి వరకూ స్థానికంగా ఓటుహక్కూ లేదు
- ఒంటెత్తు పోకడతో దూరమైన టీడీపీ సీనియర్లు
- పార్వతీపురం నియోజకవర్గంలో 'ఎన్ఆర్ఐ'కు ఎదురుగాలి

సాక్షి, పార్వతీపురం మన్యం:

నిజానికి పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థి బ్యాక్‌గ్రౌండ్‌ను పరిశీలిస్తే అన్నీ ఆర్థిక నేరారోపణలు, మోసాలు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వాటినే తెలుగుదేశం పార్టీ ఆ వ్యక్తి అర్హతలుగా నిర్ణయించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. రాజకీయాల్లోకి రాకముందే ఇన్ని అబద్ధాలా అంటూ! నియోజకవర్గ ప్రజలు విస్తుపోతున్నారు. రేపొద్దున ఇటువంటి వ్యక్తికి ఓటేస్తే..ఇంకెన్ని మోసాలు చేస్తాడోనని చర్చించుకుంటున్నారు.

పార్వతీపురం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్న ఎన్ఆర్ఐ ఎన్నికల బరిలో గెలిచేందుకు అన్ని అడ్డదారులూ తొక్కుతున్నట్లు ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ వ్యక్తికి రాజకీయంగా గానీ, ప్రజాసేవపరంగా గానీ గతంలో ఎటువంటి అనుభవమూ లేదు. పుట్టింది, పెరిగింది, నివాసం ఇక్కడ కానేకాదు. ఎప్పుడో తాతల కాలంలో ఉండేవార మని ఓ ఊరు పేరు చెప్పి, తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లోకి ప్రవేశించారు. పోనీ, ఆ ఊరిలోనైనా ఓటుహక్కు ఉందా? అంటే అదీ లేదు. మరో ఊరిలో ఆరునెలల క్రితం ఓటుకు దరఖాస్తు చేసుకున్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆయనకే అన్న హామీ లభించిన తర్వాతే..ఈ ప్రక్రియలన్నీ ప్రారంభించారు.

పార్టీ క్యాడర్‌లోనూ అసంతృప్తి

ఎక్కడి వ్యక్తినో తీసుకొచ్చి మా నెత్తిన పెట్టారని..ఆయన ఒంటెత్తు పోకడలతో నలిగిపోతున్నామంటూ టీడీపీ క్యాడర్ రగిలిపోతోంది. దీనికితోడు ప్రచార సమయంలో ఆయన వెంట వెళ్లే క్యాడర్‌కు అయ్యే ఖర్చును సైతం సదరు 'ఎన్ఆర్ఐ' పెట్టుకోవడం లేదని, స్థానికంగా ఉండే పార్టీ నాయకుల మీదే నెట్టేస్తున్నాడని వినికిడి. దీంతో చోటామోటా నాయకులకు చేతిచమురు వదిలిపోతోంది. మరోవైపు ప్రజలు కూడా ఎక్కడో వ్యక్తిని ఇక్కడెందుకు ప్రోత్సహించాలన్న ఆలోచనలో పడినట్లు సమాచారం. స్థానికేతరుడికి ఓటు వేయడం కన్నా.. స్థానికంగా ఉంటూ నిత్యం మన సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేను మరోసారి గెలిపించుకుందామని ఓ నిర్ణయానికి వచ్చేశారన్న చర్చ నియోజకవర్గంలో విస్తృతంగా సాగుతోంది. అటు పార్టీ క్యాడర్‌కు దూరమై, ఇటు ప్రజలకూ దగ్గర కాలేక.. సదరు 'ఎన్ఆర్ఐ' ఓటమికి మానసికంగా ముందుగానే సిద్ధపడిపోయినట్లు అనుచరులు చెప్పుకుంటున్నారు.

ఆర్థిక నేరారోపణల్లో దిట్ట

సదరు అభ్యర్థిపై తీవ్రమైన ఆర్థిక నేరారోపణలూ ఉన్నాయి. కులం ముసుగులో తమను మోసం చేశారని..అక్కడ సంపాదించిన డబ్బులతో రాజ్యాధికారం కోసం సదరు వ్యక్తి ఆరాటపడుతున్నారని ఇన్‌ఫాం ఇంటర్నేషనల్ అనే సంస్థ గతంలో తీవ్రంగా ఆరోపణలు గుప్పించింది. కులం అభ్యున్నతి కోసం 2014లో ఐఎఫ్ఎం అనే సంస్థ ఏర్పాటైందని చెప్పిన అక్కడి ప్రతినిధులు..2018లో తమ సంస్థ చేసిన కార్యక్రమాలు చూసి ఆ వ్యక్తి తమతో కలిశాడని పేర్కొన్నారు. సంస్థలో ఉన్న కొంతమంది ఐఏఎస్, ఐపీఎస్ మేధావులను పక్కదారి పట్టించి..ఇదే సంస్థ పేరు మీద విశాఖ గీతం యూనివర్సిటీలో కెనరా బ్యాంకు ఖాతా తెరిచి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు. అదేవిధంగా ఓ టీవీ చానల్‌లో డైరెక్టర్‌గా చేరి, రూ.4 కోట్లు వసూలు చేసి సంస్థకు ఇవ్వలేదని నాడు గుర్తు చేశారు. ఆ డబ్బులు ఏమయ్యాయో తెలియక ఆ టీవీ చానల్ నడుపుతున్న శ్రీనివాసరావు చనిపోయారని అప్పట్లో పార్వతీపురంలో విలేకరుల సమావేశం పెట్టి మరీ సంస్థ సభ్యులు చెప్పడం చర్చనీయాంశంగా మారింది.

భామిని: వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతికి గిరిజనుల సంప్రదాయ నత్యాలతో స్వాగతం పలుకుతున్న పోలవరం గ్రామస్తులు



ప్రజల ఆశీర్వాదం కోసం

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల బరిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొండంత ఎండ అవస్థలు పెడుతున్నా.. చెమటలు చిందిస్తూ ప్రజల ఆశీర్వాదం కోసం గ్రామాల్లో కలియ దిరుగుతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట రాగా ఓటర్ల దగ్గరకు వెళ్లి ఈ ఎన్నికల్లో తమను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



గరుగుబిల్లి: కొత్తూరులో ప్రచారం వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి పుష్పశ్రీవాణి



బగ్గందొరవలసలో ప్రచారం నిర్వహిస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు



సాలూరు: పట్టణంలోని 8వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొరను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

చెరకు రైతుల నోట్లో...
చంద్రన్న విషం

- ఉమ్మడి విజయనగరంలో రెండు చక్కెర కర్మాగారాలు నాశనం
- కమీషన్ల కోసం రైతుల నోట మట్టికొట్టిన నాటి టీడీపీ పాలకులు
- చెరకు రైతులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- బకాయిలు చెల్లించడంతో రైతన్నలకు ఊపిరి
- వాస్తవాలను దాచిపెట్టి టీడీపీ నాయకుల దుష్ప్రచారం
- సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం కొత్త నాటకం



మూతపడిన భీమసింగి చక్కెర కర్మాగారం



సాక్షి ప్రతినిధి, విజయనగరం:

వ్యవసాయాధార ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఒకప్పుడు చెరకు సాగు రైతులకు లాభదాయకమైన పంట. ఇందుకు భీమసింగి సహకార చక్కెర కర్మాగారం, లచ్చయ్యపేట వద్దనున్న ప్రభుత్వ చక్కెర కర్మాగారం వల్ల ఎంతో మేలు పొందేవారు. కానీ వాటిని చూసి చంద్రబాబుకు కన్నుకుట్టింది. కమీషన్ల కోసం రైతుల కడుపుకొట్టడానికి వెనుకాడలేదు. ఆ రెండు చక్కెర కర్మాగారాల జీవం తీసేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 14 ఏళ్ల పాలన వాటికి శాపంగా మారింది. భీమసింగి చక్కెర కర్మాగారాన్ని మొట్టమొదట మూతవేసింది 2003లోనే. అదే సమయంలోనే సీతానగరం మండలం లచ్చయ్యపేటలోనున్న ప్రభుత్వ చక్కెర కర్మాగారాన్ని అత్యంత చౌకగా ప్రైవేట్‌పరం చేసేశారు. 2004లో వై.ఎస్. రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భీమసింగి సుగర్ ఫ్యాక్టరీకి జీవం పోశారు. లాభాల బాట పట్టించారు. మళ్లీ 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత యథావిధిగా నష్టాల్లో ముంచారు. ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల వంతుగా సేకరించిన రూ.5 కోట్ల సొమ్మును అప్పటి టీడీపీ నాయకులు దుర్వినియోగం చేశారు. చంద్రన్న విషగుళికల్లాంటి అసంబద్ధ నిర్ణయాల ఫలితంగా చెరకు రైతులు దారుణంగా నష్టపోయారు.

భీమసింగిలో ఇలా...

చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా పాలన (1995–2003)లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనున్న 18 ప్రభుత్వ, సహకార చక్కెర కర్మాగారాల్లో 8 ప్రైవేట్‌పరం చేసేశారు. ఆ సమయంలోనే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీపై కత్తికట్టారు. 2003–04 సీజన్‌లో క్రషింగ్ చేయకూడదని ఆదేశాలివ్వడంతో తొలిసారిగా మూతపడింది. పాదయాత్రలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఫ్యాక్టరీని తెరిపించారు. ప్రభుత్వ గ్యారెంటీతో రూ.3.50 కోట్ల రుణం అందించారు. ఫ్యాక్టరీకి గుదిబండగా మారిన అప్పులు రూ.18.04 కోట్లను ప్రభుత్వ షేరు ధనంగా మార్చారు. ఆధునికీకరణకు రూ.36.18 కోట్లు మంజూరు చేశారు. తద్వారా క్రషింగ్ సామర్థ్యాన్ని 1205 మెట్రిక్ టన్నుల నుంచి 2 వేల మెట్రిక్ టన్నులకు పెంచడం, పవర్ ప్లాంట్ ఉత్పత్తి కూడా 1.5 కిలోవాట్ల నుంచి 12 కిలోవాట్లకు పెంచడం లక్ష్యాలుగా నిర్దేశించారు. మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా ఫ్యాక్టరీ కొంత లాభపడటం అనేదీ ఇందులో భాగం. మరోవైపు ఫ్యాక్టరీ ఆధునికీకరణకు తమ వంతు సహకారంగా రైతులు నుంచి రూ.3 కోట్ల వరకూ పెట్టుబడి నిధి కూడా సేకరించారు. దాన్ని బ్యాంకులో డిపాజిట్ చేస్తే అది వడ్డీతో రూ.5 కోట్లు అయ్యింది. ఆ నిధికి టీడీపీ నాయకులు గండికొట్టేశారు. 2014 సంవత్సరంలో చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడం శాపంగా మారింది. రైతులు అడగకపోయినా ఆ డిపాజిట్లను పంచేశారు. అలా ఆధునికీకరణ ప్రతిపాదనను ఉద్దేశపూర్వకంగానే అటకెక్కించేశారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాల ఫలితంగా ఫ్యాక్టరీ సుమారు రూ.47.88 కోట్లు నష్టాల్లోకి వెళ్లింది. ఆప్కాబ్ నుంచి తెచ్చిన రూ.25 కోట్ల రుణంపై ఏటా రూ.3.2 కోట్ల వరకూ వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి. మరోవైపు యంత్రాలన్నీ పనిచేయకుండాపోయాయి.

లచ్చయ్యపేటలో అలా...

తొలుత పార్వతీపురం డివిజన్‌లో రైతుల కోసం సీతానగరం, బొబ్బిలి ప్రాంతాల్లో 1936 సంవత్సరంలో శ్రీరామా చక్కెర కర్మాగారాలు ప్రారంభమయ్యాయి. వాటిలో బొబ్బిలి కర్మాగారం 1973లో, సీతానగరం కర్మాగారం 1974లో మూతపడ్డాయి. ఈ రెండింటినీ అనుసంధానం చేస్తూ 1992లో లచ్చయ్యపేట వద్ద కర్మాగారాన్ని నిర్మించడానికి అప్పటి ముఖ్యమంత్రి నేదురుమిల్లి జనార్దనరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇది నిర్మాణం పూర్తయిన సందర్భంలోనే చంద్రబాబు తొలిసారిగా 1995 సెప్టెంబర్‌లో సొంత మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటుతో ముఖ్యమంత్రి అయ్యారు. ఈ కర్మాగారాన్ని ప్రారంభించిందీ ఆయనే. లాభాల్లో సాగుతున్న సమయంలో నష్టాల ముసుగువేసి 2002 సంవత్సరంలో అత్యంత చౌకగా అమ్మకం పెట్టేసిందీ చంద్రబాబే. ఎన్‌సీఎస్ యాజమాన్యంలో కర్మాగారం పరిస్థితి మరింత దిగజారింది. ఏడాదికేడాది చెరకు రైతులకు బిల్లులు చెల్లించక ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. చెరకు రైతులకు రూ. 24 కోట్లు, కార్మికుల జీతాలు, బ్యాంక్ రుణాలు కలిపి మరో రూ.19 కోట్లు బకాయిలు పెట్టేశారు. దీంతో ఆందోళనకు దిగిన రైతులను, కార్మికులను బుజ్జగించడానికి చంద్రబాబు 2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు యాజమాన్యం పరిధిలోఉన్న కర్మాగారం భూములను ఐడీఆర్ చట్టం కింద స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే వాటిని వేలం వేయకుండా 2019 సంవత్సరంలో పదవి దిగిపోయేవరకూ నాన్చుతూ వచ్చారు.

జగనన్న ప్రభుత్వంలోనే భరోసా....

లచ్చయ్యపేట కర్మాగారం యాజమాన్యం బకాయి పడిన బిల్లులు చెల్లించాలని రైతులు, వేతనాల కోసం కార్మికులు రోడ్డున పడ్డారు. వారికి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజాసంకల్పయాత్రలో హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎనిమిది నెలల వ్యవధిలోనే కర్మాగారం భూములను బహిరంగవేలం ద్వారా విక్రయించి రైతులకు, కార్మికులకు, ఉద్యోగులకు బకాయిలు చెల్లించారు. అలాగే లచ్చయ్యపేట, భీమసింగి ఫ్యాక్టరీలపై ఆధారపడిన చెరకు రైతులకు నష్టం లేకుండా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్న అప్పలనాయుడు, పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు, గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనర్సయ్య ప్రభుత్వంతో చర్చించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఫలితంగా రైతులు గత నాలుగేళ్లుగా రేగిడి మండలం సంకిలి వద్దనున్న ఈఐడీ ప్యారీ సుగర్ ఫ్యాక్టరీకి చెరకును విక్రయిస్తున్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే బకాయిలు జమ



నేను కొన్నేళ్లుగా చెరకు సాగుచేస్తున్నాను. చంద్రబాబు ప్రైవేట్‌పరం చేసిన తర్వాత లచ్చయ్యపేట ఫ్యాక్టరీని తీసుకున్న ఎన్‌సీఎస్ యాజమాన్యం బిల్లులు సక్రమంగా ఇవ్వలేదు. దీంతో అప్పుల పాలయ్యాను. పాదయాత్రగా వచ్చిన జగనన్నను కలిసి సమస్యలు వివరించాం. ఆయన ప్రభుత్వం రాగానే భూములను విక్రయించి బకాయిలు మా ఖాతాకు జమ చేసింది.

– బలగ శ్రీరాములునాయుడు, చెరకు రైతు, అంకలాం, సీతానగరం మండలం

చంద్రబాబు వల్లే చెరకు రైతుల బలి



చంద్రబాబు పాలనలో తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాల వల్ల చెరకు రైతులు బలి అయ్యారు. లచ్చయ్యపేట కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేసిన తర్వాత కష్టాలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చెరుకు పంట చేదు అయింది. రానురాను ప్రత్యామ్నాయ పంటల వైపు మరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు ఏ నాడూ రైతుల పక్షాన ఉండడం. వ్యవసాయం అంటే ఆయనకు చిన్నచూపు.

– జి.సత్యంనాయుడు, రైతు, వెంగళరాయపురం, బలిజిపేట మండలం



మూతపడిన లచ్చయ్యపేట చక్కెర కర్మాగారం

క్లుప్తంగా

మల్లన్నా దీవించు



ఎండల మల్లన్నకు పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి

భామిని: మండలంలోని ఎం.కె.పురంలో వెలసిన శ్రీ ఎండల మల్లికార్జున స్వామి సన్నిధిలో పాలకొండ శాసనసభ్యురాలు, వైఎస్సాఆర్‌సీపీ అభ్యర్థి విశ్వాసరాయి కళావతి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరుతూ మొక్కు తీర్చారు. కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సీపీ మండల నాయకులు ఉన్నారు.

వేపాడలో నేత్ర వైద్యశిబిరం



నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్ట్ రత్నం

వేపాడ: మండల కేంద్రం వేపాడలోని పాలకేంద్రం వద్ద శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ రత్నం 62 మందికి నేత్ర పరీక్షలు చేసి 30మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. శిబిరం సమన్వయకర్త జోగారావు మాట్లాడుతూ శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారిని బస్సులో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్ చేయించి, కళ్లద్దాలు అందిస్తామని తెలిపారు.

ఎన్నికల నియమావళి పాటించాలి




అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గోపాలరావు

లక్కవరపుకోట: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ ఆర్.గోపాలరావు అన్నారు. ఎన్నికల కోడ్‌పై మండలంలోని దాసుళ్లపాలెం గ్రామస్తులకు ఆదివారం రాత్రి అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నడుచుకోవాల ని చెప్పారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం చీపురుపల్లి పట్టణంలో ఎస్‌ఐ కె.కిరణ్‌కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ప్రశాంత ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ప్రజల్లో పంపించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని ఎస్‌ఐ చెప్పారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి గొడవలు, వివాదాల కు దిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండియన్ రైల్వే బెటాలియన్ ఫోర్స్ 60 మంది పాల్గొన్నారు.

మరో 7 రోజులు



- పోలింగ్‌కు దగ్గరపడుతున్న సమయం
- అరకు పార్లమెంట్ బరిలో 13 మంది
- నాలుగు అసెంబ్లీ స్థానాలకు 29 మంది పోటీ
- ప్రచారంపై అభ్యర్థుల దృష్టి

పార్వతీపురంటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార హోరు సాగుతోంది. కదనరంగంలో తలపడే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాన ప్రత్యర్థులెవరో స్పష్టమైంది. దీంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తలమునకలవుతున్నారు. ప్రచారానికి మరో 5 రోజులు మాత్రమే గడువు ఉండడంతో ప్రచారం హోరెత్తిస్తు న్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా ఎన్నికల కోలాహలమే కనిపిస్తోంది. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొంది ఉంటేనే ఓట్లేయాలని ఓటర్లను కోరుతున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు మాత్రం విభేదాలతో సతమతమవుతూ, ప్రచారంలో వెనుకబడుతున్నారు. ఫలితంగా డబ్బు ప్రలోభాలపై ఆధారపడుతున్నారు.

● ముమ్మరంగా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మే 13న జరగనుంది. దానికి రెండు రోజుల ముందే ప్రచారం గడువు ముగుస్తుంది. దీంతో ప్రచార పర్వానికి ఇక 5 రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అభ్యర్థులతో పాటు వారి బంధువులు సైతం రంగంలోకి దిగారు. దూర ప్రాంతాల్లో ఉండి చదువుతున్న, వివాహమై దూర ప్రాంతాల్లో నివసిస్తున్న, వ్యాపారాల నిమిత్తం ఇతర దేశాల్లో ఉన్న వారిని సైతం నియోజక వర్గానికి రప్పించారు. ఒక్కో గ్రామాన్ని ఒక్కొక్కరు పంచుకుని మరీ ప్రజల వద్దకు వెళ్తున్నారు. అక్కా, అమ్మా.. అవ్వా.. తాతా.. అంటూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

● దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ

అధికార వైఎస్సార్‌సీపీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఖరారుపై ముందుగానే స్పష్టత వచ్చింది. దీంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు చాలా రోజుల నుంచే ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే గడపగడపకూ మన ప్రభుత్వం పేరిట ప్రజల్లోకి వెళ్లిన వారు..తాజాగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, వాటి ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని ఇంటింటా వివరిస్తూ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. .

● సంక్షేమ పథకాలతో మరింత జోష్

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పదవీకాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకా లు అందజేసి సంక్షేమ రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. కూటమి నేతలు మాత్రం ఓటు అభ్యర్థించేందుకు వైఎస్సార్‌సీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు.

జిల్లాలో ఎన్నికల బరిలో అభ్యర్థులు

నియోజకవర్గం	అభ్యర్థులు
అరకు పార్లమెంట్ (లోక్‌సభ)	13
పార్వతీపురం	8
సాలూరు	7
పాలకొండ	7
కురుపాం	7

● ఒక్క ఈవీఎంతోనే..



సార్వత్రిక సమరంలో పోటీ చేసే రేసుగుర్రాలపై స్పష్టత వచ్చింది. అరకు లోక్‌సభకు 13 మంది, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు 29 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక్కో ఈవీఎం బ్యాలెట్‌లో అత్యధికంగా 13 మంది అభ్యర్థులకు చోటు ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా 8 మంది మాత్రమే తలపడుతున్నారు. ఫలితంగా ప్రతి బూత్‌లో పోలింగ్ ఒక్క ఈవీఎంతోనే నిర్వహించనున్నారు.

కూటమిలో సమన్వయం లేక టీడీపీ సతమతం

విపక్ష టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల అధినేతలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఖరారులో గందరగోళానికి తెరతీశారు. నామినేషన్ల ఘట్టం మొదలయ్యేంత వరకూ అభ్యర్థిత్వాలపై నాన్చుడు ధోరణి అవలంబించారు. ఈ గందరగోళానికి తోడు.. క్షేత్రస్థాయిలో ఆయా పార్టీల శ్రేణుల్లో సమన్వయం లేకపోవడం, పరస్పర విభేదాలు నెలకొనడంతో ఆ పార్టీల అభ్యర్థుల ప్రచారంలో తొలి నుంచీ నిస్తేజం అలుముకుంది. ఒకటి రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన వాటిల్లో నేతల మధ్య కుమ్ములాటలకే సమయం సరిపోయింది. ఈ పరిణామం ప్రచారంపై చూపింది. దీనికి తోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గంలో పర్యటించిన నితిన్ గడ్కరీ, పాలకొండ నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ సభకు ప్రజల నుంచి స్పందన కరువైంది. డబ్బులు ఇచ్చి జనాలను సభలకు తీసుకుని వచ్చినా.. వారు ప్రసంగిస్తుండగానే ప్రజలు వెళ్లిపోవడం ఆయా పార్టీల నేతల దుస్థితిని చెప్పకనే చెప్పింది. ఈ పరిణామాలన్నీ ప్రతిపక్షాలకు ప్రతికూల పరిస్థితి ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో డబ్బు వెదజల్లడం మినహా మరో మార్గం లేదని ఆయా పార్టీల నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గాల్లో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయ కేతనం ఎగురవేసింది. ఈసారి కుడా క్లీన్ స్వీప్ దిశగా అడుగులు వేస్తోంది.

గిరిజన మ్యూజియానికి కొత్త హంగులు


- ప్రాచీన మానవుల నుంచి నేటివరకు.. బొమ్మల రూపంలో చిత్రీకరణ
- గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా రూపకల్పన




అందంగా తీర్చిదిద్దుతున్న ఆదిమానవుడి బొమ్మ



జీవరాశి పుట్టుపూర్వోత్తరాలు వివరించడానికి వేస్తున్న చిత్రం



డైనోసర్‌లు



జంతువులు తిరిగే అటవీ ప్రాంతం

సీతంపేట: టీడీపీ ప్రభుత్వం హయంలో ఆగిపోయిన గిరిజనమ్యూజియం పనులను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పునఃప్రారంభించింది. ఈ మేరకు సీతంపేటలోని పాత పీఎంఆర్‌సీలో మ్యూజియం పనులు జరుగుతున్నాయి. రూ.కోటి అంచనా వ్యయంతో గిరిజన మ్యూజియం నిర్మించడానికి నిధులు కేటాయించారు. 2017లో ఈ మ్యూజియానికి శంకుస్థాపన జరిగినా సక్రమంగా నిధులు కేటాయించకపోవడం, టీడీపీ ప్రభుత్వం పట్టించుకోని కారణంగా పనులు నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ల క్రితం ఈ పనులు పునఃప్రారంభమయ్యాయి. ఆదిమానవుడి దగ్గర నుంచి ఇప్పటివరకు జరిగిన మార్పులను చిత్రాల రూపంలో తయారు చేస్తున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నివసించే గిరిజనులతోపాటు సీతంపేట ఏజెన్సీలో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, మహరాష్ట్ర, బీహార్‌లలో ఉన్న ఆదివాసీలు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే ఆదివాసీల జీవన విధానం కంటికి కనిపించేలా బొమ్మల రూపంలో చూపించాలని నిర్ణయించారు. గిరిజనులు ఇంట్లో వాడే వస్తువులు, కట్టుబాట్లు, వేటాడే వస్తువులు, పూర్వం నుంచి ఇప్పటివరకు దశలవారీగా మారిన మార్పులను చిత్ర రూపంలో ప్రదర్శించేందుకు బొమ్మలను సేకరించారు. ప్రస్తుతానికి రెండు బ్లాకుల్లో పనులు జరిగాయి. మ్యూజియం బయట కొత్తగా కొన్ని దుకాణ సము దాయాలను ఏర్పాటు చేశారు. గిరిజన మ్యూజి యం పూర్తయితే పర్యాటకంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందినట్లవుతుంది.



ముస్తాబుకు సిద్ధంగా ఉన్న ఆదివాసీ బొమ్మలు

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే..



ఆనందపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- మంత్రి బొత్స సత్యనారాయణ

గుర్ల: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని నడుపూరు, ఆనందపురం, కోటగండ్రేడు, గూడేంలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి టీడీపీ కుట్రలు పన్నుతోందన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా మరో నెల రోజుల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. టీడీపీ నాయకుల తీరు వల్ల 34 మంది వృద్ధులు పింఛన్ తీసుకోవడానికి వెళ్లి మరణించారని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ ఠంచన్‌గా అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో అర్హులైన వారిందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నాడు - నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశామని.. దళారీ వ్యవస్థ లేకుండా పథకాలు అందించామని చెప్పారు. రాజన్న రాజ్యం మళ్లీ రావాలంటే ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, నేతలు వరదా ఈశ్వరరావు, కరోత్ర తాతమ్మ, మీసాల చిన్నప్పలనాయుడు, ముద్దాడ శ్రీనివాసరావు, ఎజ్జిపరుపు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి.. ప్రభుత్వం భరోసా..

- పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలు
- అన్ని వసతులు కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- అన్ని పీహెచ్‌సీలను 24 గంటల పీహెచ్‌సీలుగా మార్పు
- ఐదేళ్లలో 83 లక్షల మందికి సేవలు
- 24.46 లక్షల వైద్య పరీక్షలు



కొట్టాం పీహెచ్‌సీ



రాకోడు పీహెచ్‌సీ కాన్పుగదిలో డెలివరీ టేబుల్

సంవత్సరం	వైద్య సేవలు	ల్యాబ్ టెస్టులు
2019-20	18, 30, 368	5,89,860
2020-21	14,04,382	2,76,384
2021-22	19,06,334	4,94,148
2022-23	15,91,841	5,74,532
2023-24	15,92,686	5,27,219

విజయనగరం ఫోర్ట్: జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీహెచ్‌సీల్లో వైద్య సేవలు మెరుగుపడ్డాయి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలకు) ప్రస్తుత పీహెచ్‌సీలకు చాలా తేడా ఉంది. 2019కు ముందు పీహెచ్‌సీలు అధ్వానస్థితిలో ఉండేవి. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాడు - నేడు ద్వారా పీహెచ్‌సీల రూపురేఖలు మార్చేశారు. మౌలిక వసతులు కూడా కల్పించారు. అదనపు సిబ్బందిని నియమించడంతో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి.

ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులు..

గత ప్రభుత్వ హయాంలో పీహెచ్‌సీలో ఒక వైద్యుడు మాత్రమే ఉండేవారు. దీంతో ఆ వైద్యుడు ఏదైనా పనిమీద సెలవు పెడితే రోగులకు వైద్యసేవలు అందేవి కావు. అటువంటి పరిస్థితి ఉండకూడదని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించారు. దీంతో ఒక వైద్యుడు సెలవులో ఉన్నా మరో వైద్యుడు రోగులకు అందుబాటులో ఉంటాడు. అదేవిధంగా ఒక స్టాఫ్‌నర్స్ గతంలో ఉంటే ఇప్పుడు ముగ్గురిని నియమించారు. అదేవిధంగా ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓలను నియమించారు. గతంలో రెండు, మూడు పీహెచ్‌సీలకు ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఉండేవాడు. ప్రస్తుతం ప్రతి పీహెచ్‌సీకి ల్యాబ్ టెక్నీషియన్ ఉన్నారు. గతంలో 5,10 పీహెచ్‌సీలు మాత్రమే 24 గంటలు పని చేసేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని పీహెచ్‌సీలను 24 గంటల పీహెచ్‌సీలుగా మర్చారు. గతంలో కొన్ని పీహెచ్‌సీల్లో మాత్రమే ప్రసవాలు జరిగేవి. ఇప్పుడు అన్ని పీహెచ్‌సీల్లోనూ ప్రసవాలు నిర్వహిస్తున్నారు. ప్రసవాల నిర్వహణకు అవసరమైన కాన్పు గదులను ఆధునీకరించారు. నాడు - నేడు ద్వారా ఆస్పత్రులకు కొత్తగా పెయింటింగ్స్ వేసి అందంగా తీర్చిదిద్దారు. రాత్రి వేళ కూడా పీహెచ్‌సీలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గతంలో 10 నుంచి 14 రకాల వైద్య పరీక్షలు మాత్రమే చేయగా.. ప్రస్తుతం 63 రకాల పరీక్షలు చేస్తున్నారు.

ఐదేళ్లలో పీహెచ్‌సీల ద్వారా అందించిన సేవలు.. నిర్వహించిన పరీక్షలు

2019 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న పీహెచ్‌సీల్లో లక్షలాది మందికి వైద్య సేవలు అందించారు. ఐదేళ్లలో సుమారు 83 లక్షల మందికి వైద్యసేవలు అందించగా.. 24.62 లక్షల మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు.

తొలి ఓటు పడిందోచ్..!

- ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ
- ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌ఓలు
- జిల్లాలోని ఐదు కేంద్రాల్లో పోస్టల్ ఓటింగ్

పార్వతీపురంటౌన్:

సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ఓటు కలిగి ఉండి జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు వారి సొంత నియోజక వర్గ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేందుకు శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

నియోజకవర్గాల వారీగా..

జిల్లావ్యాప్తంగా 6810 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 3280 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాలూరు నియోజకవర్గంలో 1291 మందికి 546 మంది, పార్వతీపురంలో 1751మందికి గాను 1098 మంది, కురుపాంలో 2241 మందికి 910 మంది, పాలకొండలో 1527 మందికి 726 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు, సంబంధిత ఫారాలు, బ్యాలెట్లు ఏర్పాటు చేసిన విధానాన్ని అధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. పోలైన ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా ఉద్యోగులకు నిబంధనలు తెలియజేయాలని సూచించారు.

సదుపాయాల కల్పన

ప్రతి ఫెసిలిటేషన్ కేంద్రంలో సైన్ బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఏసీ, కూలర్లతో వెయిటింగ్ హాల్స్, కుర్చీలు, తాగునీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు, షామియానాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ వేయడంలో కొద్దిపాటి అవగాహన లోపం వల్ల గత ఎన్నికల్లో అనేక చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్ వాలిడ్ అయినట్లు గుర్తించి అటువంటి సంఘటనలు జరగకుండా జిల్లా ఎన్నికల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడమే కాకుండా ఓటరుకు అందించే బ్యాలెట్, ఫారాలు,కవర్లు ఏవిధంగా ఉపయోగించాలో స్పష్టమైన అవగాహన కల్పించారు.



పార్వతీపురంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్, అరకు లోక్‌సభ ఎన్నికల అధికారి నిషాంత్ కుమార్





పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేసేందుకు కూర్చున్న ఉద్యోగులు

ఫెసిలిటేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిషాంత్ కుమార్ పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేంకటేశ్వర డిగ్రీ కళాశాల, కురుపాం మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులపై ప్రిసైడింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లు ఎండ వేడిమితో డీహైడ్రేషన్‌కు గురికాకుండా కేటాయించిన వెయిటింగ్ హాల్‌లో కూర్చోపెట్టి ఒకరి తరువాత ఒకరు ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలని పీఓలను ఆదేశించా రు. వెయిటింగ్ హాల్‌లో ఎయిర్‌కూలర్లు, ఫ్యాన్ గా లి, వెలుతురు తాగునీటి సదుపాయాలను నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పేర్లు నమోదు, బ్యాలెట్ బాక్స్‌లో ఓట్లు సక్రమంగా వేస్తున్నది, లేనిది పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ఆవరణలో అందుబా టులో ఉంచిన వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు.

జిల్లావ్యాప్తంగా పరిశీలన ఇలా..

జాయింట్ కలెక్టర్, అరకు పార్లమెంట్ నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్‌ఎస్ శోభిక, జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, కంట్రోల్‌రూమ్ ఇన్‌చార్జ్, ఎస్‌డీసీ ఆర్.వి. సూర్యనారాయణ, డ్వామా పీడీ కె.రామచంద్ర రావు శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పర్యవేక్షించారు.

- సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి.విష్ణుచరణ్, పార్వతీపురం ఆర్డీఓ, పార్వతీపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ ఆర్డీఓ, కురుపాం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.వెంకటరమణ ఆయా నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

క్లుప్తంగా

పలాసకు చేరిన జన చైతన్య యాత్ర



పెదగంతారులో కుమారన్నకు నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పలాస: విప్లవ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరులో ప్రారంభమైన జనచైతన్య యాత్ర ఆదివారం పలాసకు చేరుకుంది. పలాస మండలంలోని మాకన్నపల్లి, చిన్ననీలావతి, లొత్తూరు పంచాయతీలోని పెదగంతారు తదితర గ్రామాల్లో సాగింది. పెదగంతారు గ్రామంలోని కుమారన్న ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని సంఘ నాయకులు పరిశీలించారు. కుమారన్నకు నివాళర్పించారు. గిరిజనులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అరుణోదయ గాయకురాలు విమలక్క తన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కె.రమేష్, బి.రమేష్, అంజిబాబు, వల్లూరి రాజబాబు, నెలబాలుడు, బి.గంగా, రాకేస్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై పోలీసుల దాడులు



ఎంసీపీ కొత్తూరులో సారా ఊటలు ధ్వంసం చేస్తున్న పోలీసులు

మెళియాపుట్టి: మండలంలోని మర్రిపాడు సి.పంచాయతీ పరిధిలోని ఎంసీపీ కొత్తూరు గ్రామంలో డీటీఎఫ్, ఎస్‌ఈబీ, ఇంటెలిజెన్స్ బృందాలు సమన్వయంతో ఆదివారం సారా తయారీ స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడుల్లో 1800 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. 45 లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిపై కేసు నమోదు చేశారు. శ్రీకాకుళం ఎస్‌ఈబీ జేడీ గంగాధరం సూచనల మేరకు దాడులు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. దాడుల అనంతరం ఆ యా గ్రామాల ప్రజలకు నాటుసారా తయారీ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. పలాస డీటీఎఫ్ సీఐ, రామచంద్ర కుమార్, టెక్కలి ఎస్‌ఈబీ సీఐ రాజశేఖర్ నాయుడు పలువురు సిబ్బంది ఉన్నారు.

అరసవల్లిలో భక్తుల రద్దీ



క్యూలో వస్తున్న భక్తులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో భక్తజనం ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. స్వామికి ప్రీతిపాత్రమైన ఆదివారం సందర్భంగా జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ఆదిత్యునికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేకంగా పూజలు చేయించుకున్నారు. మహిళలు ఇంద్రపుష్కరిణి వద్ద రావిచెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి దీపారాధన చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులకు దాహార్తి తీర్చేలా మంచినీళ్ల ప్యాకెట్లను క్యూలైన్ల వద్దనే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ఆదివారం ఒక్కరోజు వివిధ దర్శనాల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.2,00,800, విరాళాలు, ఆర్జిత సేవల ద్వారా రూ.65,858, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.2.20 లక్షల వరకు ఆదాయం లభించినట్లుగా అధికారులు తెలియజేశారు.

మాజీ సైనికులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: మాజీ సైనికులంతా తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సమాఖ్య ఉత్తరాంధ్ర అధ్యక్షుడు చిల్ల వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలోని పెద్దరెల్లి వీధిలో ఉన్న జిల్లా సైనిక సంక్షేమాధికారి కార్యాలయం ప్రాంగణంలో మాజీ సైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తమ్మీద పోలిస్తే శ్రీకాకుళం జిల్లాలోనే ఎక్కువ సంఖ్యలో మాజీ సైనికులు ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇతర ఉద్యోగాల్లో చేరిన మాజీ సైనికులు కూడా విధుల్లో ఉన్నారని, వారంతా తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రథసప్తమి నాడు అరసవల్లిలో విశేషంగా సేవలు అందించిన మాజీ సైనికులు, వీర నారీమణులను సత్కరించారు. మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు టి.కృష్ణారావు, ఉపాధ్యక్షుడు వి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ పి.మురళీధరరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో అభివృద్ధి జోరు



పార్వతీపురం వ్యూ

- నియోజకవర్గానికి డీబీటీ నాన్ డీబీటీ ద్వారా రూ.1540 కోట్ల లబ్ధి
- రూ.300 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు
- రూ.49.56 కోట్లతో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి
- మెడికల్ కళాశాలకు రూ.600 కోట్ల నిధులు మంజూరు
- ఇంటింటా సంక్షేమ వికాసం
- స్కిల్ హబ్‌లతో ఉద్యోగ విప్లవం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే 'పార్వతీపురం మన్యం' ప్రత్యేక జిల్లాగా అవతరించింది. పార్వతీపురం జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. ప్రభుత్వ కార్యాలయాలన్నీ అందుబాటులోకి వచ్చాయి. పాలన వికేంద్రీకరణ జరిగింది. జిల్లా ప్రజలకు పాలన చేరువైంది. ప్రభుత్వ పథకాలు ఠంచన్‌గా అందుతున్నాయి. ప్రతి ఇంటా 'నవరత్న'కాంతులు వెదజల్లుతున్నాయి. మెరుగైన వైద్యసేవలు అక్కరకు వచ్చాయి. వివిధ అభివృద్ధి పనులతో పార్వతీపురం ప్రగతిపథంలో పయనిస్తూ నేడు అందరినీ ఆకర్షిస్తోంది.

పార్వతీపురం టౌన్:

కొండ, మైదాన ప్రాంతాల కలబోత పార్వతీపురం నియోజకవర్గం. పార్వతీపురం మున్సిపాల్టీ, పార్వతీపురం , సీతానగరం, బలిజిపేట మండలాలతో కూడిన నియోజకవర్గం ఒడిశా రాష్ట్రం సరిహద్దుగా విస్తరించి ఉంది. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నియోజవకవర్గంలో అభివృద్ధి పవనాలు జోరుగా వీచాయి. మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రి సేవలు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా ప్రభుత్వ వైద్యకళాశాల మంజూరైంది. పార్వతీపురం మున్సిపాలిటీ ప్రజల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. మన్యం ప్రాంతంలో వంతెన నిర్మాణాలతో రోడ్ల కష్టాలు తీరాయి. వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కింద 1.84లక్షలమంది లబ్ధిదారులకు రూ.1540 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ప్రతి ఇంటా ఆర్థిక సంక్షేమం వెల్లివిరుస్తోంది.

పార్వతీపురం పట్టణాభివృద్ధి ఇలా..

- పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా రూ.2కోట్లతో రెండు పార్కుల అభివృద్ధి
- రూ.2కోట్ల ఖర్చుతో బైపాస్ రోడ్డు నిర్మాణం
- వరహాల గెడ్డలో పూడికల తొలగింపు
- రూ.1.20 కోట్లతో చెరువుల సుందరీకరణ

రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల పనులు జోరుగా సాగాయి. బలిజిపేట మండలంలో 13, సీతానగరం మండలంలో 11, పార్వతీపురం మండలంలో 15 బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. పార్వతీపురం బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పార్వతీపురం–బొబ్బిలి వరకు 25 కిలోమీటర్ల మేర పూర్తి చేశారు.

మేజర్ ప్రాజెక్టులు



పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్

గిరిజన ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లాకు సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణాని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.49.56 కోట్ల నిధులు మంజూరు చేశారు. పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. గవర్నమెంట్ మెడికల్ కళాశాలకు రూ.600 కోట్ల నిధులు మంజూరు చేశారు. రూ.63 కోట్ల ఖర్చుతో పార్వతీపురం పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులు చేపట్టారు. జల్‌జీవన్ మిషన్ కింద రూ.300 కోట్ల ఖర్చుతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటి కుళాయిలు వేసే కార్యక్రమం చురుగ్గా సాగుతోంది.



పార్వతీపురం బైపాస్ రహదారి

సాగునీటి సదుపాయం

రైతన్నల సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. స్థానిక పాలకుల చొరవతో బలిజిపేట మండలం అంకలం నుంచి బలిజిపేట వరకూ కాలువలో సీసీ లైనింగ్ కోసం రూ.17 కోట్ల నిధులు మంజూరుచేసి పనులు పూర్తిచేయించింది. పెదపెంకి, అంపావల్లి, వంజరంపేట, బైరిపురం గ్రామాలకు కాలువ తవ్వించి సాగునీటి సదుపాయం కల్పించింది. తోటపల్లి రైట్ కెనాల్ నుంచి లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అరసాడ, పరిసర గ్రామాల రైతుల భూములకు సాగునీరు అందించే పనులు ప్రారంభించింది. నియోజకవర్గంలోని గిరిజన రైతులకు 50,000 వేల ఎకరాలకు పోడు పట్టాలు అందజేసింది. వ్యవసాయ రాయితీలతో పాటు వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం అందించింది.



వైద్యం చేరువ

గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. ధనవంతులకే పరిమితమైన ఫ్యామిలీ డాక్టర్ వైద్యాన్ని పల్లె ప్రజలకు చేరువ చేసింది. ఊరూరా/వార్డువార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి సుమారు 87వేల మందికి, ఫ్యామిలీ డాక్టర్ శిబిరాల్లో 92వేల మందికి వైద్యులు వైద్యసేవలు అందించారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. పార్వతీపురం నియోజకవర్గానికి మూడు 108 అంబులెన్స్‌లు, ఒక నియోనేటల్ అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచి సత్వర వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు.

వంతెనల నిర్మాణానికి అధికప్రాధాన్యం

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వంతెనల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. గత టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సువర్ణముఖి నదిపై గెడ్డలుప్పి–బగ్గన్నదొరవలస గ్రామాల మధ్య రూ.12కోట్ల ఖర్చుతో వంతెన నిర్మాణం పూర్తిచేసింది. సీతానగరం మండలంలోని బూర్జ– చిన అంకలం వద్ద వంతెన కోసం రూ.10కోట్లు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. పార్వతీపురం మండలం తాళ్లబురిడి వద్ద సాకిగెడ్డపై వంతెన నిర్మించడంతో ప్రజల రాకపోకల కష్టాలు తొలగాయి.

పార్వతీపురం నియోజకవర్గ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల కింద అందిన మొత్తం ఇలా..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	చెల్లించిన మొత్తం (రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	28,532	171,19,20,000
జగనన్న విద్యాదీవెన	19,266	31,22,73,751
జగనన్న వసతి దీవెన	15,476	16,25,18,253
వైఎస్సార్ రైతు భరోసా	32,009	179,05,56,439
వైఎస్సార్ పింఛన్ కానుక	29,127	104,85,72,000
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	1148	4,28,68,865
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు(రైతులకు)	15,101	4,11,75,421
ఇన్‌పుట్ సబ్సిడీ (రైతులకు)	96	5,10,128
వైఎస్సార్ చేయూత	25,638	99,94,31,250
వైఎస్సార్ ఆసరా	16,534	93,52,48,754
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీలకు)	58,509	8,56,54,609
వైఎస్సార్ కాపు నేస్తం	463	2,78,05,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	438	65,70,000
వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా	94	64,20,000
డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	1,78,952	46,57,72,815
డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7,746	4,59,88,450
హౌసింగ్ (లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు)	12,000	19,97,61,163
వైఎస్సార్ బీమా	647	9,55,65,000
వైఎస్సార్ వాహనమిత్ర	6,579	6,57,90,000
జగనన్న చేదోడు (రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు)	1573	3,11,50,000
జగనన్న తోడు(వడ్డీ)	2,496	2,49,60,000

పాఠశాలల అభివృద్ధి ఇలా...

- మొత్తం పాఠశాలలు : 229
- నాడు–నేడు కింద ఆధునీకరించినవి : 198
- నాడు–నేడు కోసం చేపట్టిన ఖర్చు : రూ. 54.58 కోట్లు

అక్కరకు వచ్చిన ఆర్‌బీకేలు

- మంజూరైన ఆర్‌బీకేలు: 37
- అందుబాటులోకి వచ్చిన భవనాలు: 11
- వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఆర్‌బీకేలు: 26
- నిర్మాణాల కోసం వెచ్చించిన నిధులు: రూ.8.85 కోట్లు

వైద్య భరోసా కల్పించేలా వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణం

- మంజూరైన వెల్‌నెస్ కేంద్రాలు: 30
- అందుబాటులోకి వచ్చిన భవనాలు: 1
- వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వెల్‌నెస్ భవనాలు: 29
- ఈ భవన నిర్మాణాలకు వెచ్చించిన నిధులు: రూ.6.25 కోట్లు
- ఇప్పటివరకూ చేసిన ఖర్చు: రూ.3.98 వేలు



పట్టణంలో అభివృద్ధి చేసిన సన్యాసిరాజు స్మారక మున్సిపల్ పార్కు

చేరువైన సచివాలయ సేవలు ఇలా..



బలిజిపేట మండలం చిలకలపల్లి సచివాలయం



పట్టణంలో 1వ వార్డు సచివాలయంలో విధుల్లో సిబ్బంది

- మంజూరైన గ్రామ సచివాలయాలు: 54
- పూర్తిచేసిన మొత్తం భవనాలు: 20
- వివిధ స్థాయిల్లో నిర్మాణాలు జరుగుతున్నవి: 34
- భవన నిర్మాణాలకు ఖర్చుచేసిన మొత్తం: రూ 8.16 కోట్లు
- ఇప్పటి వరకూ ఖర్చు చేసిన నిధులు: రూ.10.20 కోట్లు పైచిలుకు
- నిర్మాణ పనుల్లో సాధించిన పురోగతి: 37.04 శాతం

పేదలకు పక్కా ఇంటి భాగ్యం

- మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు: 13,080
- లే అవుట్లు: 150
- మౌలిక సదుపాయాల కల్పనకు: రూ.67 కోట్లు
- లబ్ధిదారులకు చెల్లించిన బిల్లులు: రూ.110.01 కోట్లు
- సిమెంట్, ఇసుక, ఐరన్ అందజేసినవి: రూ.107 కోట్లు





పార్వతీపురం జిల్లా ఆస్పత్రి


- అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు అండతో రెచ్చిపోయిన జన్మభూమి కమిటీలు
- కోటబొమ్మాళి మండలం యలమంచిలిలో 83 పింఛన్లను తొలగించిన జన్మభూమి కమిటీలు
- 45 రోజులు నిరశన దీక్ష చేసిన పింఛన్‌దారులు
- హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని జన్మభూమి కమిటీలు
- వీరి పింఛన్లు పునరుద్ధరించిన వైఎస్సార్ సీపీ
- ఇప్పుడు రూ.4వేలు పింఛన్ ఇస్తామంటూ టీడీపీ నాటకాలు

ఆ కమిటీల కథ.. గుర్తుంది కదా..!

ఇంటిపై పచ్చ జెండా.. బండి వెనుక పార్టీ పేరు.. జన్మభూమి కమిటీలు చూసిన అర్హతలివి. కనిపిస్తే దండం పెట్టాలి.. పథకం కావాలంటే అడుక్కోవాలి.. ఆ కమిటీలు ఊరూరా పెట్టిన నిబంధనలివి. పింఛన్ ఇస్తే తీసుకోవాలి.. లేదంటే నోరు మూసుకుని ఉండాలి.. ఐదేళ్ల పాటు వారు సాగించిన దౌర్జన్య కాండ ఇది. ప్రజా స్వామ్యం సిగ్గు పడేలా, రాజ్యాంగ వ్యవస్థ తలదించుకునేలా జన్మభూమి కమిటీలతో టీడీపీ సాగించిన పాలన ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఈ కమిటీల అరాచకానికి కోటబొమ్మాళి ఓ ప్రత్యక్ష నిదర్శనం. ఐదేళ్ల కిందట జరిగిన ఆ కథ లోతుల్లోకి వెళితే..

టెక్కలి:


కోటబొమ్మాళి మండలం యలమంచిలి పంచాయతీ ప్రజలు టీడీపీకి అనుకూలంగా లేరు. ఇదొక్కటే వారు చేసిన తప్పు. కేవలం ఇదే కారణంతో అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు అండతో జన్మభూమి కమిటీలు ఆ ఊరిలో 83 మంది పింఛన్లను కక్ష కట్టి ఆపేశారు. ఎంతగా వేడుకున్నా వారు కరుణించలేదు. అధికారమంతా వారి చేతుల్లోనే ఉండడంతో ఎవరూ ఏమీ చేయలేకపోయారు. పింఛన్‌దారుల్లో 10 మంది మానసిక క్షోభకు గురై చనిపోయారు. తమ పింఛన్లను పునరుద్ధరించాలని వీరంతా సుమారు 45 రోజుల పాటు కోటబొమ్మాళి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలతో న్యాయ పోరాటం చేశారు. జిల్లా స్థాయి అధికారులను కూడా ఆశ్రయించారు. అయినా జన్మభూమి కమిటీల బలం ముందు ఎవరూ సరిపోలేదు. ఆఖరకు వీరంతా హైకోర్టును ఆశ్రయించారు. తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ జన్మభూమి కమిటీలు అడ్డుపడి పింఛన్లు ఇవ్వకుండా అధికారులను బెదిరించారు. మళ్లీ 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి పింఛన్లను పునరుద్ధరించారు. ఇలాంటి అకృత్యాలకు పాల్పడిన టీడీపీ ఇప్పుడు రూ.4వేలు పింఛన్ ఇస్తామంటూ చెబుతుండడంపై పింఛన్‌దారులు నవ్వుతున్నారు. చంద్రబాబు మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. టీడీపీ పాలనలో యలమంచిలి పంచాయతీలో జన్మభూమి కమిటీల కక్ష సాధింపు చర్యలకు సుమారు 10 మంది పింఛన్‌దారులు బలైపోయారు. మామిడి లక్ష్మినారాయణ, వేసవి వరలక్ష్మి, కెల్లి తవుడు, కోట వెంకట్రావు, బలగ లచ్చమ్మతో పాటు మరి కొంత మంది బెంగతో మరణించారు.



కలెక్టర్ ఆదేశాలు కూడా పనిచేయలేదు

2014 సంవత్సరంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జన్మభూమి కమిటీ వారు మా పింఛన్లు తీసేశారు. కోట బొమ్మాళి ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర 45 రోజులు న్యాయ పోరాటం చేశాం. కలెక్టర్ స్పందించి పింఛన్లు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ జన్మభూమి కమిటీల ముందు ఆదేశాలు పనిచేయలేదు. ఐదేళ్ల నిరీక్ష తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మా అందరికీ పింఛన్లు వచ్చాయి. అయితే అప్పటికే కొంత మంది బెంగ పెట్టుకుని చనిపోయారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చంద్రబాబు చెబుతున్న మాటలకు మేము మోసపోయేది లేదు. – కవిటి మన్మథరావు, పింఛన్‌దారుడు, యలమంచిలి.

ఆ కుట్రలు కళ్ల ముంగిటే ఉన్నాయి



పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేశామని జన్మభూమి కమిటీలు కక్ష కట్టాయి. నాతో పాటు 83 మంది పింఛన్లు అన్యాయంగా తొలగించారు. అప్పట్లో జన్మభూమి కమిటీలు చేసిన కుట్రలు ఇంకా కళ్ల ముంగిటే ఉన్నాయి. కొంత మంది పింఛన్‌దారులు జన్మభూమి కమిటీల కాళ్లపై పడినా కరుణ చూపలేదు. అలాంటి జన్మభూమి కమిటీల పాలన కలలో కూడా ఊహించలేం. దీక్షలు చేశాం. జిల్లా అధికారులను కలిశాం. అయినా పింఛన్లు ఇవ్వలేదు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ పింఛన్లు వచ్చాయి.

– బెండి అప్పారావు, పింఛన్‌దారుడు, యలమంచిలి, కోటబొమ్మాళి మండలం

నా కూతురిని పొట్టన పెట్టుకున్నారు...

నా కూతురు వేసవి వరలక్ష్మికి వికలాంగ పింఛన్ వస్తుండేది. జన్మభూమి కమిటీలు ఆ పింఛన్ తీసేశారు. ఎన్నో సార్లు కమిటీ నాయకుల కాళ్లపై పడి మొరపెట్టుకున్నా, మా ఆవేదన ఆలకించలేదు. రోజులు గడిచిన కొద్దీ నా కూతురు బెంగ పెట్టుకుని చనిపోయింది. అన్యాయంగా నా కూతుర్ని పొట్టన పెట్టుకున్నారు.

– వేసవి రాముమూర్తి, జన్మభూమి కమిటీల కక్షసాధింపుతో మృతి చెందిన వరలక్ష్మి తండ్రి.